కొనసాగుతున్న ఈవీఎంల తనిఖీ

ఈవీఎంలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 8: ఎనుమాముల మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎం గోదాముల వద్ద ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల మొదటి దశ తనిఖీ గురువారం కొనసాగింది. హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్ జీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల తనిఖీ ఈనెల 12 వరకు కొనసాగుతుందన్నారు. తహసీల్దార్లు బావ్ సింగ్, నాగరాజు, జ్యోతీవరలక్ష్మీదేవి, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ, డీటీలు సంతోష్, రామకృష్ణ, విఠలేశ్వర్, శ్యామ్, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, కేంద్ర ఎన్నికల సంఘం అసిస్టెంట్ చీఫ్ ఆఫీసర్, జిల్లా పరిశీలకులు లలిత్ మిట్టల్ కూడా ఈ కేంద్రాన్ని పరిశీలించారు. ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

మొదటి దశ ఈవీఎంల తనిఖీలు

కాశీబుగ్గ : ఎనుమాముల మార్కెట్ పరిధిలోని గోదాముల్లో మొదటి దశ ఈవీఎంల తనిఖీని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. ఎన్నికలు, రెవెన్యూ అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించినట్లు తెలిపారు.

నర్సరీ పనులపై దృష్టి పెట్టాలి : కలెక్టర్ ప్రావీణ్య

నర్సరీని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

గీసుగొండ, ఫిబ్రవరి 8 : గ్రామ పంచాయతీల ద్వారా ఏర్పాటు చేస్తున్న నర్సరీలపై అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. మండలంలోని బొడ్డుచింతలపల్లి గ్రామాన్ని గురువారం సందర్శించారు. నర్సరీతో పాటు గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. నిత్యం గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించాలని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో నర్సరీల ఏర్పాట్లను వేగవంతం చేయాలని సూచించారు. నర్సరీలో బ్యాగుల ఫిల్లింగ్‌ను పూర్తి చేయాలని ఈజీఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీపీవో కల్పన, మండల ప్రత్యేకాధికారి దేవేందర్‌రెడ్డి, ఎంపీడీవో వీరేశం, ఎంపీవో ప్రభాకర్ పాల్గొన్నారు.

ఓటర్ల తుది జాబితా విడుదల

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 8 : హనుమకొండ జిల్లా తుది ఓటర్ల జాబితాను కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం విడుదల చేశారు. కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో 5,04,064 మంది ఓటర్లు ఉన్నారన్నారు. పరకాలలో 2,22,266 మంది, పశ్చిమలో 2,81,798 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో 7,11,620 జనాభా ఉన్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో డీఆర్వో వైవీ గణేశ్, ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ ఏవీఎన్‌వీ ప్రసాద్ రావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవీ శ్రీనివాసరావు, రావు అమరేందర్ రెడ్డి, ప్రవీణ్, శ్యాం కుమార్, సయ్యద్ ఫైజుల్లా, ప్రభాకర్ రెడ్డి, రజినీకాంత్, మణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరంగల్ జిల్లాలో 7,63,589 మంది ఓటర్లు

ఖిలావరంగల్ : వరంగల్ జిల్లాలో 7,63,589 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళ ఓటర్లే అధికంగా ఉండడం విశేషం. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య గురువారం ఓటరు తుది జాబితాను విడుదల చేశారు. తూర్పు నియోజకవర్గంలో 2,56,507 మంది, వర్ధన్నపేట నియోజకవర్గంలో 2,72,078 మంది, నర్సంపేట నియోజకవర్గంలో 2,35,004 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. మూడు నియోజవకర్గాల్లో 591 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. తుది జాబితాను కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయంతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

PUBLIC NOTICE
IN THE COURT OF THE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE AT HANAMKONDA
I.A. No 79 of 2024
S.R. No 148 of 2024

Between :
1. Tenkurala Rajitha, W/o Late Vijender Rao,
2. Tenkurala Dhananjay by his natural mother/ next plaintiff No. 1 Tenkurala Rajitha, w/o Late Tenkurala Vijender Rao, ...Plaintiffs
And
1.The State of Telangana through The District Collector, Hanamkonda.
2. The Telangana State Northern Power Distribution Corporation Limited through the Divisional Engineer, electrical, Operations, Thorrur. ...Defendants
3. To whomsoever it may concern.
To D3) To whom so ever it may concern.
Please take notice that the plaintiffs 1) Tenkurala Rajitha, W/o Late Vijender Rao, Aged 33 years, Occu: housewife, 2) Tenkurala Dhananjay by his natural mother/ next plaintiff No.1. Tenkurala Rajitha, W/o Late Tenkurala Vijender Rao, S/o Tenkurala Vijender Rao, aged 8 years. Occu: Student (being minor rep Vijender Rao, aged 33 years, Occu: housewife, Boath are R/o H.No. 2-4-1070/1, Gokul Nagar, Hanamkonda district has filed the above I.A. No. 79 of 2024 for declaration as legal heirs of the late Tenkurala Vijender Rao, the said I.A. has been posted on 04.03.2024 for your appearance. In case you fail to appear before this Hon'ble Court, either in person or through an Advocate and answer the claim of the plaintiffs, in case you fail to appear before this Hon'ble District Court on the said date, the matter will be decided in your absence. The Court may give an ex-parte order against you.
//BY THE ORDER OF THE COURT//
Sd/- **CHALLA SRINIVAS**
GOLLAPUDI SRINIVASA RAO
ADVOCATES - HANAMKONDA

జేఎస్‌జే దయకు సన్మానం

కాశీబుగ్గ, ఫిబ్రవరి 8 : నగరంలోని పైడిపల్లికి చెందిన జేఎస్‌జే దయ ఇటీవల నేషనల్ ప్రీమియం అవార్డు అందుకున్నారు. 2023లో ఫిల్మ్(కటాసి)కి బెస్ట్ యాక్టర్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా దయను పైడిపల్లిలోని ఆయన నివాసంలో మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసంపెల్లి సంజీవ, చిత్ర దర్శకుడు పాన్ సదువాల సన్మానించారు. మేకల రాజమౌళి, సునీల్, రాజు, సునయ్, కుమార్, డాక్టర్ శరత్, నాగరాజు పాల్గొన్నారు.

కాజీపేటలో ధర్నా

కాజీపేట, ఫిబ్రవరి 8 : కాజీపేట పట్టణంలోని కాలనీల్లో కుక్కలు, కోతులు, దోమల బారి నుంచి కాపాడాలని మున్సిపల్ కమిషనర్‌ను మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం కోరారు. కాజీపేట మినీ మున్సిపాలిటీ సర్కిల్ కార్యాలయ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. సాంబయ్య, హలీం, మణికుమార్, నాగరాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433

CHANGE OF NAME

★I, **GOLI PULLAIAH** (Old Name), R/o. H.No. 2-121, Jayapuram (V), Narsimhulapeta (Mdl.), Mahabubabad (Dist.)- 506324, T.S., Changed My Name as **GOLI PULLA REDDY** (New Name) **S/o. GOLI VENKATA NARSAIAH.**
NTW-5688

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

స్మార్ట్‌సిటీ 2.0 చాలెంజ్‌లో చోటు ఖాయం

గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా
జ్యూరీ ఇంటర్వ్యూకు హాజరు

ఢిల్లీలో గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్

వరంగల్, ఫిబ్రవరి 8 : స్మార్ట్‌సిటీలో భాగంగా సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిటీ ఇన్వెస్ట్‌మెంట్ టు ఇన్నోవేషన్ అండ్ సస్టెయిన్స్ (సీఐటీఐఐఎస్-2.0) చాలెంజ్‌లో వరంగల్ నగరానికి చోటు దక్కుతుందని కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ఢిల్లీలో స్మార్ట్‌సిటీ 2.0 చాలెంజ్ జ్యూరీ ఇంటర్వ్యూకు అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, బల్దియా చీఫ్ ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్‌తో కలిసి హాజరయ్యారు. వరంగల్ నగరంలో చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ, బయోమైనింగ్ విధానంతో చెత్త శుద్ధి చేస్తున్న అంశాలను జ్యూరీ సభ్యులకు కమిషనర్ తెలిపారు. వివిధ పథకాల ద్వారా నగరంలో చేపట్టిన పలు ప్రాజెక్టులపై వివరించారు. హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వరంగల్ అని చెప్పారు.

గ్యాస్ కనెక్షన్ల సమాచారం సేకరించాలి

ప్రతి ఇంటి నుంచి గ్యాస్ కనెక్షన్ సమాచారం సేకరించి ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా రిసోర్స్‌పర్సన్లను ఆదేశించారు. గ్రేటర్ పరిధిలోని హనుమకొండ జిల్లాలో 27 వేలు, వరంగల్ జిల్లాలో 28 వేల అభయహస్తం దరఖాస్తుల్లో గ్యాస్‌కు సంబంధిత సమాచారం అస్పష్టంగా నమోదైనట్లు గుర్తించినట్లు తెలిపారు. వీటిని సరిచేసేందుకు గ్రేటర్‌లోని 66 డివిజన్లలో ఆర్‌పీలు శుక్రవారం నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించి సమాచారం సేకరించాలన్నారు. ఒక రేషన్ కార్డుకు ఒక సిలిండర్ మాత్రమే నమోదు చేస్తామని తెలిపారు.

సెలవుల్లో కమిషనర్..

గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా 15 రోజులు వ్యక్తిగత సెలవుపై వెళ్లారు. ఈ నెల 22 వరకు సెలవు మంజూరు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్‌చార్జి కమిషనర్‌గా మరో అధికారిని నియమించాలని ఆమె కలెక్టర్‌ను ఆదేశించారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తాకు ఇన్‌చార్జి కమిషనర్ బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం.

ఉర్సులో బాలుడి కిడ్నాప్‌నకు యత్నం?

కరీమాబాద్, ఫిబ్రవరి 8: అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని ఉర్సు ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఇబ్రహీం అనే బాలుడి కిడ్నాప్ యత్నం కలకలం రేపుతోంది. బాలుడి కథనం ప్రకారం.. ఉర్సు ప్రాంతానికి చెందిన ఇబ్రహీం మధ్యాహ్నం ఇంటికి భోజనానికి వెళ్లి తిరిగి పాఠశాలకు బయలుదేరాడు. అదే సమయంలో బైక్‌పై గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి బాలుడిని చేయి పట్టి లాగారు. బాలుడు నిందితుడి చేతిని కొరికి తప్పించుకున్నాడు. పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులకు విషయాన్ని చెప్పాడు. వారు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపట్టారు. బైక్‌పై ఉన్న వారు బురఖా ధరించారని బాలుడు చెప్పినట్లు ఉపాధ్యాయులు వివరించారు. ఇటీవల పిల్లల కిడ్నాప్‌నకు సంబంధించి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కాగా, అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని సీసీ కెమెరాలు పని చేయడం లేదు. అధికారులు నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

పెరుమాండ్ల లక్ష్మణ్‌పై కేసు

వరంగల్, ఫిబ్రవరి 8 : చెరువుల పరిరక్షణ కమిటీ చైర్మన్, సామాజిక కార్యకర్త పెరుమాండ్ల లక్ష్మణ్‌పై గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఫిర్యాదు మేరకు మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం బల్దియా గ్రీవెన్స్‌లో దురుసు ప్రవర్తన, ఏకవచనంతో సంబోధన, మిగతా అధికారులు అవినీతి పరులంటూ వారి మనోభావాలను దెబ్బతీయడం, ప్రభుత్వ అధికారుల విధులకు అటంకం కలిగించడంతో పాటు బ్లాక్ మెయిల్‌కు చేస్తున్నారంటూ కమిషనర్ ఫిర్యాదు చేశారు. దీంతో మట్టెవాడ పోలీసులు ఐపీసీ సెక్షన్ 353 ప్రకారం కేసు నమోదు చేశారు.

విధుల్లో చేరిన సీఐలు

గీసుగొండ/ఆత్మకూరు/పరకాల/సుబేదారి/పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 8 : వరంగల్, హనుమకొండ జిల్లాల్లో పలు చోట్ల సీఐలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గీసుగొండ సీఐగా బాబులాల్ విధుల్లో చేరారు. ఆయన వరంగల్ టాస్క్ ఫోర్స్ విభాగం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న రామకృష్ణను ఐజీ ఆఫీసుకు బదిలీ చేశారు. అలాగే, ఆత్మకూరు సీఐగా సంతోశ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సీఐ రవిరాజును వీఆర్‌కు పంపించారు. పరకాల సీఐగా అబ్బయ్య బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ విధులు నిర్వర్తించిన జూపల్లి వెంకటరత్నం హైదరాబాద్ జోన్‌కు బదిలీ అయ్యారు. హనుమకొండ సీఐగా ఎడ్లపల్లి సతీశ్ బాధ్యతలు స్వీకరించారు. అలాగే, మట్టెవాడ సీఐగా తుమ్మ గోపి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సీఐ వెంకటేశ్వర్లు ఎస్‌బీకి బదిలీ అయ్యారు. కాగా, ఆయా సీఐలను స్థానిక సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంజీఎం సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీస్ అందజేత

వరంగల్ చౌరస్తా, ఫిబ్రవరి 8: నేషనల్ హెల్త్ మిషన్ ఆల్ క్యాడర్ ఉద్యోగుల సంఘం తరఫున ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌కు ముందస్తు సమ్మె నోటీస్ అందజేశారు. గురువారం ఉద్యోగుల సంఘం నాయకులు రమా రాజేశ్ ఖన్నా ఆధ్వర్యంలో సూపరింటెండెంట్‌ను కలిసి, ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

బాధితులకు ఆర్థిక సాయం

పర్వతగిరి, ఫిబ్రవరి 8 : మండలంలోని దౌలత్ నగర్‌కు చెందిన కొలిపాక రాజన్న ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను మత్స్యపారి శ్రామిక సహకార సొసైటీ అధ్యక్షుడు నీరటి వెంకన్న, ఉపాధ్యక్షుడు కొండా వెంకన్న, కార్యదర్శి రావుల రాజు ఆధ్వర్యంలో గురువారం పరామర్శించారు. బాధితులకు రూ. 20 వేలు అందించారు. డైరెక్టర్లు అంబటి కుమార్, రమేశ్, కొప్పు రాజు, నీరటి సంపత్, మొగిలి యాకయ్య పాల్గొన్నారు.

ఎనుమాములు మార్కెట్‌లో షుగర్ పరీక్షలు

కాశీబుగ్గ, ఫిబ్రవరి 8 : ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఆయుష్మాన్‌భవ, మెర్లిన్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో గురువారం రైతులు, కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగులకు ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండోక్రినాలాజిస్ డాక్టర్ ప్రవీణ్‌రావు మాట్లాడుతూ షుగర్‌కు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తిగల వారికి షుగర్ కంట్రోల్ (నార్మల్) చేసేందుకు ఆధునిక చికిత్స అందిస్తామన్నారు. కార్యక్రమంలో మెర్లిన్ ల్యాబ్స్ డీఈవో వడ్డెపల్లి కృపాల్, గైనకాలజిస్ట్ వేముల ఉషారాణి, సందీప్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలను కాపాడుకుంటాం

మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

కరీమాబాద్/గిర్మాజీపేట, ఫిబ్రవరి 8 : పార్టీ బలోపేతానికి కృషి చేసే కార్యకర్తలను కాపాడుకుంటామని తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. గురువారం 41, 42వ డివిజన్ల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, తాను అండగా ఉంటానన్నారు. పార్టీని నమ్ముకున్న వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. అమలు కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేయకపోతే వదిలి పెట్టబోమన్నారు. ప్రజలతో కలిసి నిలదీస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండు చందన, పోశాల పద్మ, డివిజన్ అధ్యక్షుడు కర్ర కుమార్ , మాజీ కార్పొరేటర్ కొంతం తార, నాయకులు పోశాల స్వామి, గుండు పూర్ణచందర్, కొంతం మోహన్, బజ్జూరి రవి పాల్గొన్నారు. అలాగే, 26వ డివిజన్ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కూడా నన్నపునేని సమావేశం నిర్వహించారు. చివరివరకు బీఆర్ఎస్‌లోనే ఉంటానని, కేసీఆర్, కేటీఆర్ ఆదేశానుసారం పనిచేస్తానన్నారు. డివిజన్ ఇన్‌చార్జి కూచన క్రాంతి, పులి సురేశ్, దుర్గేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ ఎలకంటి సతీశ్, కూచన రమేశ్, రాజేందర్, కుమార్, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే, ఈ నెల 11 నుంచి రంగశాయిపేటలో జరిగే బొడ్రాయి ప్రతిష్ఠాపన పోస్టర్‌ను నరేందర్ శివనగర్‌లోని తన ఇంటి వద్ద ఆవిష్కరించారు.

పార్లమెంట్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

మాట్లాడుతున్న వొడితల సతీశ్ కుమార్

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 8 : రానున్న పార్లమెంట్ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న బోయినపల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు చేసే తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు నిరాశ చెందొద్దని, తాను వెన్నంటే ఉంటానని భరోసా ఇచ్చారు. ఎంపీపీ మేకల స్వప్న, మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్ పాల్గొన్నారు.

మహాలక్ష్మీ పథకం అర్హులను గుర్తించాలి

ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా

సర్వే ఫారాలను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

దామెర/ఆత్మకూరు, ఫిబ్రవరి 8 : మహాలక్ష్మీ పథకంలో అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో వివరాలను నమోదు చేయాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా పంచాయతీ అధికారులకు సూచించారు. దామెర మండలంలోని ఊరుగొండ, దుర్గంపేట గ్రామాల్లో, ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, పెద్దాపురం గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తు ఫారాల్లో జరిగిన తప్పులను ప్రత్యేక యాప్‌లో సరి చేయడాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులు మహిళల పేరిట ఉండగా, గ్యాస్ కనెక్షన్లు పురుషుల పేరిట ఉన్నాయని, ఇందులో గ్యాస్ నంబర్లు, గ్యాస్ కంపెనీ పేర్లలో దొర్లిన తప్పులను సరి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకమైన నాలుగు యాప్‌లను రూపొందించి గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారుల నుంచి వివరాలను సేకరించి నమోదు చేస్తున్నదని వివరించారు. మహాలక్ష్మీ పథకంలో దొర్లిన తప్పులను సరిచేయడం ద్వారా అర్హులైన వారికి రూ.500కే గ్యాస్‌లు అందించడానికి వీలుంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో చేతన్‌కుమార్‌రెడ్డి, జీపీ కార్యదర్శులు వేణుమాధవరెడ్డి, యాదగిరి, రవి, వీవోఏలు శ్రీవిద్య, జయ, అంగన్‌వాడీ టీచర్లు గండు విజయ, విచిత, సుజాత, గొల్లపల్లి విజయ, నిర్మల పాల్గొన్నారు.

పోలియో రహిత జిల్లాగా మార్చాలి : డీఎంహెచ్‌వో

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటరమణ

గిర్మాజీపేట, ఫిబ్రవరి 8: పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భాగస్వాములు కావాలని వరంగల్ డీఎంహెచ్‌వో వెంకటరమణ పిలుపునిచ్చారు. మార్చి 3న నిర్వహించే జాతీయ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని తన కార్యాలయంలో సంబంధిత అధికారులు, పర్యవేక్షకులకు గురువారం ఆయన వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ పోలియో దినోత్సవాన్ని మూడు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. మార్చి 3న పుట్టిన బిడ్డ నుంచి ఐదేండ్ల చిన్నారులకు అన్ని పీహెచ్‌సీలు, పోలియో కేంద్రాల్లో వ్యాక్సిన్ వేస్తామన్నారు. హైరిస్క్ ప్రదేశాల్లో నివసించే పిల్లలను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయాలని డీఎంహెచ్‌వో అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఐవో ప్రకాశ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో గోపాల్‌రావు, ఎస్ఎంవో ప్రశాంత్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు రాంకిషన్

టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

మూడోసారి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా రాంకిషన్

ఖిలా వరంగల్, ఫిబ్రవరి 8: వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గాన్ని కేంద్ర సంఘ కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గజ్జెల రాంకిషన్, ప్రధాన కార్యదర్శిగా గాజె వేణుగోపాల్, అసోసియేట్ అధ్యక్షుడిగా హేమానాయక్, కోశాధికారిగా పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులుగా ప్రమీలావతి, వంశీధర్ బాబు, జగదీశ్వర్, మురళీధర్‌రెడ్డి, గద్దల రాజు, ఇంద్రసేనారెడ్డి, దుర్గారావు, యాకమ్మ, సంయుక్త కార్యదర్శులుగా చందర్ రావు, మధు, రమాదేవి, త్రివేణి, శ్రీజ్యోతి, తిరుమల దేవి, శరత్‌కుమార్, నూతన్‌ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శిగా రవీందర్, వంశీ, రామకృష్ణ, రజిత, ప్రచార కార్యదర్శిగా శంకేసి రాజేశ్, గంగాధర్, సత్యనారాయణ, ప్రియాంక, స్పోర్ట్స్ కార్యదర్శిగా గణేశ్, కల్చరల్ కార్యదర్శిగా సుశీలను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వరుసగా మూడోసారి ఎన్నికైన రాంకిషన్‌కు టీఎన్జీవోస్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ వివిధ శాఖల బాధ్యులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

గీసుగొండ, ఫిబ్రవరి 8 : క్రీడల్లో రాణిసే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఖోఖో వరంగల్ జిల్లా అసోషియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఖోఖో శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ఈ శిక్షణలో 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బాల కిశోర్‌రెడ్డి, మర్రెడ్డి, కోచ్ రాంబాబు పాల్గొన్నారు.

'బెస్ట్ అవైలబుల్'కు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 8: 2024-25 సంవత్సరానికి హనుమకొండ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం కోసం రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ పథకం ద్వారా వివిధ స్కూల్ యాజమాన్యం నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బీ నిర్మల తెలిపారు. ఆసక్తిగల యాజమాన్యం కలెక్టరేట్‌లోని షెడ్యూల్డ్ కులాల అభివృ